ChimataMusic.com
Patha Patala Parnasala

# ఏడు కొండలవాడా..వెంకటేశా..ఓరయ్యో ఎంతపని చేశావు తిరుమలేశా

చిత్రం: సోగ్గాడు (1975)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: కె.వి. మహదేవన్

గీత రచయిత: ఆచార్య ఆత్రేయ

---

పల్లవి:

ఏడు కొండలవాడా.. వెంకటేశా.. ఓరయ్యో ఎంతపని చేశావు తిరుమలేశా

చెట్టుమీద కాయను.. సముద్రంలో ఉప్పును కలిపినట్టే కలిపావు శ్రీనివాసా

ఏడు కొండలవాడా.. వెంకటేశా.. ఓరయ్యో ఎంతపని చేశావు తిరుమలేశా

చెట్టుమీద కాయను.. సముద్రంలో ఉప్పును కలిపినట్టే కలిపావు శ్రీనివాసా

ChimataMusic.com
Patha Patala Parnasala

ఆఆఅ.. ఆఆఅ.. ఆఆ..ఆ ఆ ఆ

ఆఆఅ.. ఆఆఅ.. ఆఆ..ఆ ఆ ఆ..ఆఆఅ ఆఆఅ ఆ

ఏడు కొండలవాడా.. వెంకటేశా.. ఓలమ్మో ఎంతపని చేశావు తిరుమలేశా

చెట్టుమీద కాయను.. సముద్రంలో ఉప్పును కలిపినట్టే కలిపావు శ్రీనివాసా

చరణం 1:

చిలకమ్మ తట్టితే తలుపు తీశా.. మళ్ళీ చెయి జారిపోకుండా కట్టేసా

చిలకమ్మ తట్టితే తలుపు తీశా.. మళ్ళీ చెయి జారిపోకుండా కట్టేసా

ఆఆ అఆఆ.. గోరొంక గూటిలోకి వచ్చేశా.. దాచి ఉన్నదంత మనసిప్పి ఇచ్చేసా

గోరొంక గూటిలోకి వచ్చేశా.. దాచి ఉన్నదంత మనసిప్పి ఇచ్చేసా

సోగ్గాణ్ణి కౌగిట్లో చుట్టేసా..

సోగ్గత్తెనిక వదలనని ఒట్టేసా

సోగ్గాణ్ణి కౌగిట్లో చుట్టేశా..

సోగ్గత్తినిక వదలనని మొండికేశా

వెంకటేశా.. ఆ ఆ ఆ ఆ.. తిరుమలేశా

తిరుమలేశా.. ఆ ఆ ఆ ఆ.. ఆఆ.. శ్రీనివాసా

ఏడు కొండలవాడా.. వెంకటేశా.. ఓలమ్మో ఎంతపని చేశావు తిరుమలేశా

చెట్టుమీద కాయను.. సముద్రంలో ఉప్పును కలిపినట్టే కలిపావు శ్రీనివాసా

చరణం 2:

సిగ్గుతెర నేటితో ఒగ్గేసా.. పూలచెండల్లే నీ చేతికొచ్చేసా

సిగ్గుతెర నేటితో ఒగ్గేసా.. పూలచెండల్లే నీ చేతికొచ్చేసా

ఆ..ఆఆఅ.. ఒళ్ళంతా ముద్దులతో ముద్దరేసా.. నువ్వోపకుంటే పెనవేసి ఒకటి చేశా

ఒళ్ళంతా ముద్దులతో ముద్దతేశా.. నువ్వోపకుంటే పెనవేసి ఒకటి చేశా

ChimataMusic.com
Patha Patala Parnasala

కన్నెతనం పక్కమీద పరిచేసా

దాన్ని కడదాకా కాస్తానని ఒట్టేసా

ఓ.. కన్నెతనం పక్కమీద పరిచేసా

దాన్ని కడదాకా కాస్తానని ఒట్టేసా

వెంకటేశా.. ఆ ఆ ఆ ఆ.. తిరుమలేశా

తిరుమలేశా.. ఆ ఆ ఆ ఆ.. ఆఆ.. శ్రీనివాసా

ఏడు కొండలవాడా.. వెంకటేశా.. ఓరయ్యో ఎంతపని చేశావు తిరుమలేశా

చెట్టుమీద కాయను.. సముద్రంలో ఉప్పును కలిపినట్టే కలిపావు శ్రీనివాసా